క్లుప్తంగా

గుడుంబా స్థావరాలపై దాడులు



కాటారం: కాటారం మండలం గంగారం, మల్హర్ మండలం బొగ్గులవాగు పరిసర ప్రాంతాల్లోని గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ సీఐ ప్రశాంతి ఆధ్వర్యంలో ఎస్సై గంగాధర్, సిబ్బంది శనివారం దాడులు నిర్వహించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు గంగారం, బొగ్గులవాగు గ్రామాల్లో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో వెయ్యి లీటర్ల బెల్లం పానకం పారబోసి 20 లీటర్ల గుడుంబా, 10 కిలోల పట్టిక, 20 కిలోల బెల్లం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. గుడుంబా తయారీ, రవాణాకు పాల్పడుతున్న నలుగురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్స్ వెంకటరాజు, కోటేశ్వర్, రామకృష్ణ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

వెంకటాపురం(ఎం): మండలంలోని ఇంచెన్‌చెరువుపల్లి గ్రామానికి చెందిన హస్లీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, మండల అధ్యక్షుడు భూక్య జవహర్‌లాల్ పరామర్శించి రూ.2500 నగదుతో పాటు 25 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, బీముడు ,రాజు, జగన్ ,దుర్గ, భూక్య నరసింహ, బొట్ల రవి, రాజ్‌కుమార్ ఉన్నారు.

వ్యక్తి అరెస్ట్

మహాముత్తారం: మండలంలోని సింగారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఇన్‌చార్జ్ ఎస్సై సుధాకర్ పేర్కొన్నారు. సింగారం గ్రామానికి బాలికను ఫిబ్రవరి మొదటి వారంలో మాయమాటలు చెప్పి అపహరించి తీసుకెళ్లిన అదే గ్రామానికి చెందిన సంతోష్ అనే వ్యక్తిని శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



రాజిరెడ్డి(ఫైల్)

టేకుమట్ల(రేగొండ): రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన రేగొండ మండలంలోని రాయపల్లిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం రాయపల్లి గ్రామానికి చెందిన దాసరి రాజిరెడ్డి(60) వ్యక్తిగత పనులపై శుక్రవారం రేగొండ మండల కేంద్రానికి తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రంగయ్యపల్లిలో ఎదురుగా వస్తున్న కోళ్లను తరలించే వ్యాన్ ఢీకొనగా తీవ్ర గాయాలపాలయ్యాడు. కుటుంబ సభ్యులు హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతుడి కుమారుడు యుగేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

భూపాలపల్లి రూరల్: విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకొంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఊరుగొండ యాదగిరికి చెందిన గేదె రోజువారిగా మేతకు వెళ్తుంది. ఈ క్రమంలో గ్రామంలో మహాత్మా నగర్‌లో రోడ్డు పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గుంతలో నీరు తాగుతుండగా ఎర్త్‌వైరుకు తగిలి విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. గేదె విలువ సుమారుగా రూ.50 వేలు ఉంటుందన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఫైనాన్స్ చెల్లించలేక లారీ దహనం

వెంకటాపురం(కె): లారీ ఫైనాన్స్ నెలసరి వాయిదాలు కట్టుకోలేకనే లారీ యజమాని దహనం చేశాడని సీఐ శివ ప్రసాద్ శనివారం తెలిపాడు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 2న అంకన్నగూడెం గ్రామసమీపంలోని ఇసుక రీచ్ వద్ద లారీ అనుమానాస్పద స్థితిలో లారీ దగ్ధమైంది. ఈ సంఘటనపై విచారణ చేపట్టామన్నారు. టీఎస్ 29-9944 నంబర్ గల లారీపై 2019లో యజమాని రాజ్యం ఫైనాన్స్ తీసుకున్నట్లు తెలిపారు. కరోనా లాక్‌డౌన్ సమయంలో సరైన కిరాయిలు లేక నెలవారి ఫైనాన్స్ డబ్బులు కట్టలేక పోయినట్లు తెలిపారు. కాగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన వెంకటాపురం మండలంలో లారీని కాల్చినట్‌లైతే పూర్తి ఇన్సూరెన్స్ డబ్బులు వస్తాయని ఆలోచించి డ్రైవర్ నరేందర్, క్లీనర్ మంజునాథ్ సహాయంతో యజమాని లారీని దహనం చేసినట్లు తెలిపారు. దీంతో వారి ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు.

హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



భూపాలపల్లి రూరల్: ర్యాలీలో పాల్గొన్న మహిళలు

భూపాలపల్లి రూరల్: మహిళలు హక్కులపై అవగాహన పెంచుకోవాలని మహిళా శక్తికేంద్రం కోఆర్డినేటర్ అనూష సూచించారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని జవహర్‌నగర్ కాలనీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ.. మహిళలపై లింగ వివక్షత చూపరాదన్నారు. మహిళలు పురుషులతో సమానంగా సాంకేతికతను అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శక్తి కోఆర్డినేటర్ మమత, సీహెచ్‌ఓ రాజయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గోలి రజిత, ఉపాధ్యాయులు పద్మ, రాజమణి, ఆశవర్కర్లు తదితర మహిళలు పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల: మహిళలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ జయప్రద అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెల్త్ అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ, సిబ్బందికి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జయప్రద మాట్లాడుతూ.. ఆడవారిపైన జరుగుతున్న లైంగిక వేధింపులు, అత్యాచారాలు, వరకట్నం వేధింపులు, లింగ వివక్షత, రూపుమాపడానికి తీసుకోవల్సిన జాగ్రత్తలపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న నఫీజను సన్మానించారు. ఎంపీటీసీ అనిల్, ఏఓ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కాటారం: మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని శంకరాంపల్లి సర్పంచ్ అంగజాల అశోక్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గొల్లపల్లి అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మహిళల హక్కులు, బాల్య వివాహాల వలన కలిగే అనార్థాలు, పిల్లల ఎత్తు, ఆహారపు జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మహిళలు కల్గిఉన్న హక్కులు, వాటి వినియోగంపై వివరించారు. మహిళలు హక్కులను వినియోగించుకుంటూ సమాజంలో ముందంజలో ఉండాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సువర్ణ, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.



చిట్యాల: నఫీజను సన్మానిస్తున్న మహిళలు



కాటారం: ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

పేదలకు సేవ చేయడమే ట్రస్టు లక్ష్యం



మహదేవపూర్: స్టడీమెటీరియల్ అందజేస్తున్న పుట్ట లింగమ్మ ట్రస్టు సభ్యులు

కాటారం: నిరుపేద ప్రజలు, ఆపదలో ఉన్న వారికి సేవ చేయడమే పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు లక్ష్యం అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, ఎంపీటీసీ తోట జనార్ధన్, బీఆర్ఎస్ యూత్ సబ్ డివిజన్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్, ఐటీఐ కళాశాల విద్యార్థులకు పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో కొనసాగుతున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని శనివారం బీఆర్ఎస్ నాయకులు పర్యావేక్షించారు. విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి వారితో కలిసి తిన్నారు. విద్యార్థులు అర్థాకలితో ఉండకూడదనే ఉద్దేశ్యంతో ట్రస్టు ఆధ్వర్యంలో పుట్ట మధు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంతో బాగా చదువుకొని ఉన్నత స్థానంలో నిలిచి ఈ ప్రాంతానికి గొప్ప పేరు తీసుకురావాలన్నదే పుట్ట మధు, ట్రస్టు ఆకాంక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల ఇన్‌చార్జ్ వంగల రాజేంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.



కాటారం: విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న నాయకులు

స్టడీమెటీరియల్ అందజేత

మహదేవపూర్: మండలంలోని సూరారం గ్రామంలో పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులకు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెటీరియల్‌ను టీఆర్ఎస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కిరణ్ శనివారం పంపిణీ చేశారు. ప్రభుత్వ కొలువే లక్ష్యంగా కష్టపడి చదువాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ రమేష్ రెడ్డి, యూత్ అధ్యక్షులు కేశవ్, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్, బీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు కిష్టయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజేష్, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, లచ్చిరెడ్డి, రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

గిరిజనులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి



మాట్లాడుతున్న ప్రతాప్‌రెడ్డి

మహదేవపూర్: గిరిజనులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని డివిజనల్ మేనేజర్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. గిరిజనులు పరిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఐటీడీఏ స్కీమ్స్ ద్వారా 60 శాతం సబ్సిడీతో పరిశ్రమలు పెట్టుకోవడానికి సహకారం అందిస్తామని అన్నారు. మహదేవపూర్ ప్రాంతంలో ఇప్పగింజల నూనె కర్మాగారం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సంఘ డైరెక్టర్ బానోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ.. మహదేవపూర్, మహాముత్తారం, కాటారం మండల కేంద్రాలలో పెట్రోల్ పంపులు ఏర్పాటు చేయాలని కోరారు. గిరిజన సహకార సంఘం మేనేజర్ హరిలాల్ మాట్లాడుతూ.. మహదేవపూర్ లో హెచ్‌పీసీఎల్ వారి ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేసేందుకు అనుమతి లభించిందని, పెట్రోల్ పంపు ఏర్పాటు చేయుటకు కావలసిన భూమి కోసం కలెక్టర్‌కు నివేదిక పంపించడం జరిగిందన్నారు. త్వరలోనే ఆమోదం లభించిన తర్వాత పెట్రోల్ పంపు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పలిమెల మండలంలో గిరిజనులకు పౌష్టికాహారం అందించుటకు రెండు డీఆర్ డిపోలను ఏర్పాటు చేసేందుకు సంఘం ఆమోదం తెలిపిందని మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శంకర్, అటవీ క్షేత్రాధికారిణి కమల, మరియు గిరిజన సహకార సంఘం డైరెక్టర్లు, హాస్టల్ వార్డెన్లు, గిరిజనులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



ఉపాధ్యాయులతో విద్యార్థులు

మంగపేట: మండలంలోని కమలాపురం, రాజుపేట, మంగపేట జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులు స్వయంపరిపాన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠశాలలోని తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. కమలాపురంలో హెచ్‌ఎంగా కే.కావ్య, ఎంఈఓగా శ్వేత, మంగపేటలో హెచ్‌ఎంగా అక్షయ, రాజుపేటలో జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎం.ప్రవళిక, ఎంఈఓగా శృతి కావ్య, హెచ్‌ఎంగా కుమారి ఎండి తరుణం వ్యవహరించారు. కార్యక్రమాల్లో కమలాపురం పాఠశాల హెచ్‌ఎం, ఇన్‌చార్జ్ ఎంఈఓ రాజేష్‌కుమార్, రాజుపేట హెచ్‌ఎం గడ్డం శ్రీనివాస్, మంగపేట హెచ్‌ఎం మేనక, ఎస్ఎంసీ చైర్మన్ దీగొండ నర్సింహారావు, ఉపాధ్యాయులు, రాయప్ప, నాగేశ్వర్‌రావు, వెంకటరమణ, అనంతరావు, నరసింహా, హరినాథ్, సత్యనారాయణ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అసంపూర్తి రోడ్డు నిర్మాణంతో ఇబ్బందులు



నిరసన తెలుపుతున్న నాయకులు

మంగపేట: మండలంలోని కమలాపురం నుంచి ఏటూరునాగారం వరకు నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనులను కాంట్రాక్టర్ అసంపూర్తిగా చేసి మధ్యలో నిలిపేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ సురేష్ తెలిపారు. ఈ మేరకు శనివారం రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏటూరునాగారం మండల కేంద్రం వరకు 10 కిలో మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.6 కోట్లు మంజూరు చేసిందన్నారు. 2021లో టెండరు ద్వారా కాంట్రాక్టు పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి రోడ్డుపై కంకర పోసి పనులు ఊర్తి చేయకుండానే మధ్యలోనే నిలిపివేశాడన్నారు. దీంతో రోడ్డుపై కంకరలేవడంతో రోడ్డు వెల్లే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే రోడ్డుపై వెళ్లే వాహనాల కారణంగా దుమ్ము లేచి మిర్చీ తోటలపై పడుతుండటంతో రైతులకు సైతం తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కంకరతేలిన రోడ్డుపై రోలింగ్ చేయిచ్చి, దుమ్ము లేవకుండా నీటితో క్యూరింగ్ చేయించి త్వరిత గతిన రోడ్డుపనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదినారాయణ, లవయ్య, వినోద్, సత్యం, రాజు రైతులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మించాలని వినతి



ఈఈకి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ములుగు: జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ భవనం కోసం కేటాయించిన స్థలం ఆక్రమణకు గురికాకుండా చుట్టూ ప్రహరీ నిర్మించాలని కోరుతూ పలు సంఘాల సభ్యులు జిల్లా కేంద్రంలో శనివారం పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోవిందరావుపేట అంబేడ్కర్ భవన్, విగ్రహ నిర్మాణ సమితి చైర్మన్ నెమలి నర్సయ్య మాదిగ మాట్లాడుతూ.. అంబేడ్కర్ భవనాలను మంజూరు చేస్తూ సంవత్సరాలుగా గడుస్తున్నా నిధులు మంజూరు కాక ఖాళీ స్థలాలు దర్శనమిస్తున్నాయని అన్నారు. దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను ఈ భూములపై పడుతున్నాయని ఆరోపించారు. ఈ విషయాన్ని కలెక్టర్ కృష్ణా ఆదిత్య, తహసీల్దార్ సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. ఇకనైనా అంబేడ్కర్ భవన నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ విజిలెన్స్, మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడు చుంచు రవి, మహాజన సోషలిస్టు పార్టీ పట్టణ అధ్యక్షుడు మరాఠి రవీందర్, నాయకులు రాజ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి



పాఠశాలలో మాట్లాడుతున్న రఘువరన్

మహదేవపూర్: మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనుల్లో వేగం పెంచి వెంటనే పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి, జెడ్పీ సీఈఓ రఘువరన్ తెలిపారు. మండలంలోని బెగుళూరు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో మన ఊరు మన బడి కింద చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రఘువరన్ మాట్లాడుతూ.. పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఇంకను ఫ్లోరింగ్, వాటర్ పంపు నిర్మాణం పూర్తికానందున 15 రోజులలోగా పూర్తి చేయాలని సర్పంచ్‌కు, పంచాయతీరాజ్ ఏఈ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. అనంతరం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధుల కింద ఏర్పాటు చేసిన నర్సరీని సందర్శించినారు. పాలీథిన్ బ్యాగులో విత్తిన విత్తనాలలో కొన్ని మొలకెత్తనందున తిరిగి స్థానికంగా లభ్యమయ్యే విత్తనాలను కొనుగోలు చేసి తిరిగి విత్తనాలు విత్తలని అన్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం వన సేవ ద్వారా రెండు మార్లు మొక్కలకు నీరు పట్టించాలని, అంతేకాకుండా గత సంవత్సరం హరితహారం కార్యక్రమంలో భాగంగా రోడ్డుకి ఇరువైపులా నాటిన మొక్కలకు ట్రీగార్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆయనతో పాటు ఎంపీడీఓ శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అసిస్టెంట్ ఇంజనీర్ పంచాయతీరాజ్, స్థానిక సర్పంచ్, ఎస్ఎంసీ చైర్మన్, బెగుళూరు పంచాయతీ కార్యదర్శి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

భూపాలపల్లి రూరల్: జిల్లాలోని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ(ఎంజీఎన్ఆర్ఈజీఎస్) పథకం భూపాలపల్లి మండలంలో ఖాళీగాఉన్న కంప్యూటర్ ఆపరేటర్ పోస్టును(1) జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఔట్‌సోర్సింగ్ పద్ధతి ద్వారా భర్తీచేయుటకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డీఆర్‌డీఓ పురుషోత్తం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీకాం కంప్యూటర్, బీఎస్సీ కంప్యూటర్ లేదా బీఏ కంప్యూటర్ లేదా బీసీఏ లేదా పీజీడీసీఏ చేసి ఉండాలన్నారు. ఏదేని ప్రభుత్వ, ప్రవేటు సంస్థల్లో రెండు సంవత్సరాల పని చేసిన అనుభవ ం కల్గి ఉండాలని తెలిపారు. జిల్లాకు చెందినవారే దరఖాస్తులు చేసుకోవాడానికి అర్హులన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 6 నుంచి 10 వరకు జిల్లా కేంద్రంలోని ప్రగతిభవన్ లో డీఆర్‌డీఏ కార్యాలయంలో అందించాలని వివరించారు. వివరాలకు డీఆర్‌డీఏ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

డిగ్రీ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

చిట్యాల: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో నేడు(ఆదివారం) నిర్వహించే ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ గోల్కొండ భిక్షపతి తెలిపారు. డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరం గాను డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశ పరీక్షకు చిట్యాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని, విద్యార్థులు గంట ముందు రావాలన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

టేకుమట్ల: మండలంలోని ఆశిరెడ్డిపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో నేటి(ఆదివారం) నుంచి శ్రీభూనీల సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగనున్నట్లు సర్పంచ్ వెలిశెట్టి స్వర్ణలతసురేష్‌లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అని సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, భక్తులు అధిక హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛ భారత్



శుభ్రం చేస్తున్న పోలీసులు

మహదేవపూర్: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్సై భవానిసేన్ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. స్టేషన్ ఆవరణలో ఉన్న చెత్తా, చెదారాన్ని తొలగించి శుభ్రపరిచారు. పోలీసులు తిరుపతి కిషన్ నాయక్, సిఆర్పీఎఫ్ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

భూనీల సహిత వేంకటేశ్వరస్వామి కల్యాణం



స్వామివారి కల్యాణం జరిపిస్తున్న పురోహితుడు

కాటారం: మండలంలోని ఒడిపిలవంచ గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భూనీల సహిత వేంకటేశ్వరస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. పురోహితులు వేదమంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారికి కల్యాణమహోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కల్యాణాన్ని వీక్షించి కానుకలు, మొక్కులు చెల్లించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడి రవికుమార్, ఆలయ వ్యవస్థాపకులు కర్రు నాగయ్య, నరివెద్ది సత్యం, నరివెద్ది శ్రీనివాస్, పురోహితులు మాడుగుల నాగరాజుశర్మ తదితరులు పాల్గొన్నారు.

నాగులమ్మ జాతరకు ఆహ్వానం



ఆహ్వాన పత్రిక అందిస్తున్న సభ్యులు

ములుగు: మండలంలోని లక్ష్మీనరసింహాపురంలో ఈ నెల 07వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరగనున్న శ్రీ నాగులమ్మ జాతరకు హాజరు కావాలని కోరుతూ శ్రీ రామకృష్ణ సేవాట్రస్టు తరుపున బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్ రావుకు శనివారం జిల్లాకేంద్రంలో ఆహ్వాన పత్రికను అందించారు. చైర్మన్ బాడిశ నాగరమేశ్ ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి, తాటి కృష్ణ, రాజునాయక్, ట్రస్టీ సభ్యులు బాడిశ నవీన్, ఆడిశ ఆదినారాయణ, ఇందారపు రమేశ్, మునిగెల మహేష్, జానపట్ల జయరాజు, గట్టుపల్లి అర్జున్, కొమరం నితిన్, చౌలం సాయిబాబు, కసుకుంట్ల నాగరాజు, బోడ ప్రవీన్ పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి

ములుగు రూరల్(గోవిదంరావుపేట): జిల్లాలో ఈ నెల 7 నుంచి చేపట్టానున్న మాదిగల రెండవ సంగ్రామ పాదయాత్రను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కోఆర్డినేటర్ ఇరుగు పైడి మాదిగ అన్నారు. గోవిందరావుపేట మండలంలోని పస్రాలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్ నుంచి భూపాలపట్నం–హైదరాబాద్ వరకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్‌మాదిగ ఆధ్వర్యంలో కొనసాగుతుందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేపడతామని హామీ ఇచ్చి ఇప్పటికి నెరవేర్చ లేదని అన్నారు. బీజేపీ ప్రభుత్వం మాదిగలను నమ్మించి మోసం చేసిందని అన్నారు. పాదయాత్ర ములుగు జిల్లాలో ఎమ్మార్పీస్, ఎంఎస్‌పీ, ఎంఎస్ఎఫ్, కార్యకర్తలు అధిక సంఖ్యలో హజరై పాదయాత్రకు తరలిరావలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెమలి నర్సయ్య, వావిలాల స్వామి, మడిపెల్లి శ్యాంబాబు, సాంబశివరావు, చైతన్య, బలరాం, సురేష్, రాంబాబు, సాంబయ్య, మల్లేష్ పాల్గొన్నారు.